క్లుప్తంగా

రైతుబజార్‌లో గదులు కేటాయించాలి



వినతిపత్రం అందిస్తున్న హమాలీలు

జగిత్యాల: రైతుబజార్‌లో హమాలీలకు ఒక గదిని కేటాయించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు సోమవారం హమాలీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుబజార్‌లో హమాలీలు ఉండేందుకు గది లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉందని, ఒక గదిని కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి గదిని కేటాయించేలా చూస్తానన్నారు.

విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే

విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం టీఆర్టీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేశ్, ఉపాధ్యక్షుడు విజయనందరావు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



శానిటరీ నాప్కిన్లతో విద్యార్థినులు

మల్లాపూర్: బాలికలు ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మై హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ వలంటీర్ శ్రావణి అన్నారు. మండలంలోని చిట్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాలికలకు బయోడిగ్రేడబుల్ శానిటరీ నాప్కిన్ల వాడడం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నిరుపేద కుటుంబాలలో ఆర్థిక పరిస్థితి, నిర్లక్ష్యరాస్యత కారణంగా పరిశుభ్రత, వైద్యసేవలకు నోచుకోక బాలికలు, మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి దశ నుంచే బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, దిశ, నిర్భయ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడకుంట్ల సాయికుమార్, ఎంపీటీసీ మైస లక్ష్మీ, హెచ్ఎం పిన్నంశెట్టి శ్రీనివాస్, సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

మల్లాపూర్: గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ అన్నారు. మండలంలోని రేగుంటలో సోమవారం నిర్వహించిన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ) రూపొందించేందుకు గ్రామస్తులు సలహాలు, సూచనలివ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందేల్ల నర్సయ్య, ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ్, కారోబార్ సుధాకర్, వార్డుసభ్యులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

రాయికల్: పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా సోమవారం కరీంనగర్‌లోని రేకుర్తి కంటి వైద్యశాలలో 40 మందికి ఆపరేషన్లు నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీరిని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, జెడ్పీ కాటిపల్లి రాంరెడ్డి, డీసీ మ్యాకల రమేశ్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, కడకుంట్ల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరణ



సీఐకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్సైలు

మల్యాల: మల్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా దామోదర్‌రెడ్డి సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ సీసీఆర్‌బీలో విధులు నిర్వహించిన దామోదర్‌రెడ్డి మల్యాల సీఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సైలు తీగల అశోక్, కుమార స్వామి సీఐని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేసి, శుభాకాంక్షలు అందజేశారు.

సర్వం.. రామమయం..

జగిత్యాల జోన్/కోరుట్ల/కోరుట్లరూరల్/మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్/రాయికల్/పెగడపల్లి/కథలాపూర్/మేడిపల్లి/గొల్లపల్లి/సారంగాపూర్/ఇబ్రహీంపట్నం/కొండగట్టు/బుగ్గారం/మల్లాపూర్/మల్యాల: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో శ్రీసీతారామచంద్ర స్వాముల ఉత్సవ మూర్తులను భక్తి శ్రద్ధలతో శ్రీరామనామ స్మరణ చేసుకుంటూ ఊరేగించారు. ఊరూరా రామనామ స్మరణలతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ఆలయాలు భక్తుల ప్రత్యేక పూజలతో కిక్కిరిసిపోయాయి. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ పతిష్ఠ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు కొన్ని చోట్ల ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఊరూరా భక్తులకు అన్నదానం చేశారు. ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు,సామూహిక రామ పారాయణం చేశారు. ధర్మపురిలో హిందూవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో వీహెచ్‌పీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సారంగాపూర్: కొల్వాయిలో స్వామి వారికి పూజలు



రాయికల్: అల్లీపూర్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



కోరుట్లలో స్వామివారి శోభాయాత్ర



పెగడపల్లిలో..



గొల్లపల్లిలో స్వామివారికి పూజలు



మల్యాలలో స్వామివారి శోభాయాత్ర



కోరుట్లలో భక్తుల పూజలు



జగిత్యాలరూరల్: మహిళల కుంకుమార్చన



మెట్‌పల్లిలో మహిళల పూజలు



జగిత్యాలటౌన్: రాములవారి ప్రాణప్రతిష్ఠ వీక్షణ



కొండగట్టు: శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, భక్తులు

తెలంగాణ పోరాట వీరుడు కొమురం భీమ్

- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట వీరుడు కోమరం భీం అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని వర్షకొండలో సోమవారం కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కొమురం భీం స్ఫూర్తితోనే రాష్ట్రం సాధించుకున్నమన్నారు. అయోధ్యలో రాముడు ఉంటే వర్షకొండలో కొమురం భీముడు ఉన్నాడని అన్నారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జెడ్పీటీసీ కమటం భారతి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్ దొంతుల శ్యామల, ఉపసర్పంచ్ మంగినిపెల్లి లక్ష్మణ్, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

మెట్‌పల్లి: పేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడుతోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం మండలంలోని వేములకుర్తికి చెందిన లక్ష్మీనారాయణకు రూ.1.50 లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే అందజేశారు.



విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం చౌలమద్దిలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్‌రెడ్డి, ఎంపీపీ సాయిరెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, స్థానిక నాయకులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని మహాదేవ స్వామి ఆలయ స్వాగత తోరణాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యాటం పద్మ, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, నాయకులు

జగిత్యాలటౌన్: భారత్ జోడో న్యాయయాత్రలో రాహుల్‌గాంధీపై జరిగిన దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రలో అస్సాం ముఖ్యమంత్రి అనుచరులు జరిపిన దాడిని నిరసిస్తూ సోమవారం స్థానిక ఇందిరాభవన్ నుంచి కొవ్వొత్తులు, కాంగ్రెస్ జెండాలతో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. అనంతరం తహసీల్ చౌరస్తాలో కొవ్వొత్తులతో శాంతియుతంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, కల్లెపెల్లి దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: అస్సాంలో రాహుల్‌గాంధీ యాత్రపై దాడి చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సోమవారం కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డిల, పలువురు నాయకులు పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్రను అడ్డుకోవడం దారుణం

కథలాపూర్: ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రను బీజేపీ నాయకులు అడ్డుకోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చెదలు సత్యనారాయణ అన్నారు. సోమవారం కథలాపూర్‌లో ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకులు చేసే ఆకతాయి చేష్టలను సహించేదిలేదని మండిపడ్డారు. ఇకనైనా బీజేపీ నాయకులు బుద్ధి మార్చుకోవాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

ఘనంగా సీఎస్ఐ చర్చి వార్షికోత్సవం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లోని సీఎస్ఐ వెస్లీ చర్చి 13వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, అయోధ్య రామమందిరం వేడుకలు దేశంలో ఉన్న హిందువులు సంబరాలు చేసుకున్నారని అభివర్ణించారు. చర్చి వార్షికోత్సవ వేడుకల్లో క్రైస్తవులు కూడా సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి నిర్మాణ దాత నక్క ఇందయ్య, సీఎస్ఐ గ్రూపు ఫాస్టెట్ చైర్మన్ జీవరత్నం, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కాలనీకి చెందిన యాదగిరి సత్యనారాయణరావు (70) అనే వృద్ధుడు శనివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సత్యనారాయణరావు గతంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో పాటు, హార్ట్‌స్ట్రోక్ వచ్చింది. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. గత మూడు రోజుల క్రితం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు వెళ్లారు. ఒంటరిగా ఉన్న సత్యనారాయణరావు సోమవారం ఉదయం ఇంట్లోఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ మన్మథరావు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కథలాపూర్: మండలం నుంచి కోరుట్లకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుంటే పట్టుకున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. కోరుట్లకు చెందిన పీర్ల అర్జున్, పీర్ల రాజుకుమార్ ఆటోలో సుమారు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా, కథలాపూర్ శివారులో పట్టుకున్నారు. వీరు ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి కోరుట్లకు తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బేటి బచావో బేటి పడావోపై అవగాహన



పెగడపల్లి కేజీబీవీలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

పెగడపల్లి: బేటి బచావో బేటీ పడావోపై మండల కేంద్రంలోని కేజీబీవీలో బాలికలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర మాట్లాడుతూ హక్కులు, ఆరోగ్యం, సామాజిక ఎదుగుదల వైపు నడిపించి బాలికలను రక్షించుకోవాలన్నారు. బాలికలు విద్యలో నిర్లక్ష్యం చేస్తే జీవితంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఆర్థిక స్వేచ్ఛ, ఉపాధికి బాలికలు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రత్యేక అధికారి సునీత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో బేటి బచావో బేటి పడావోలో భాగంగా సోమవారం తల్లులు, గర్భిణులతో ఆడపిల్లలను సంరక్షించుకుందాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పుష్పలత పాల్గొన్నారు.

బాల, బాలికలకు రక్షణ కల్పిద్దాం

ఇబ్రహీంపట్నం: బేటి బాచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల వద్ద ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికలకు రక్షణ కల్పిద్దామని, వారి బంగారు భవితకు పునాది వేద్దామని విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సలహాదారును కలిసిన శ్రీనివాస రెడ్డి

కోరుట్ల: ముఖ్యమంత్రి సలహాదారుగా నియమితులైన వేం నరేందర్ రెడ్డిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకుడు చల్ల నందు ఉన్నాడు.

యూటీఎఫ్ మండలాధ్యక్షుడిగా ఖలీద్‌పాషా

కథలాపూర్: మండలంలోని యూటీఎఫ్ అధ్యక్షుడిగా బొమ్మెన జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎండీ ఖలీద్‌పాషా ఎన్నికైనట్లు ఆ సంఘం నాయకులు సోమవారం తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా షహీనా, రమేశ్, కోశాధికారిగా మల్లేశం, కార్యదర్శులుగా తిరుపతి, వేణుగోపాల్, ప్రేమలత, స్వప్న, ఆడిట్ కన్వీనర్‌గా చంద్రమౌళి, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్‌గా శెట్టి రమేశ్, వాయిస్ ఆఫ్ టీచర్ మండల కన్వీనర్‌గా వెంకటస్వామి ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్ అధ్యక్షుడిగా మారుతి

కోరుట్ల రూరల్: మండలంలోని మాదాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బయ్యాని మారుతిని, ఉపాధ్యక్షుడిగా ఉమ్మిడి నర్సారెడ్డిని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నియమించారు. ఈ మేరకు సోమవారం వారికి నియామక పత్రాలు అందజేశారు.

అయోధ్య కరసేవకులకు సన్మానం



కరసేవకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

సారంగాపూర్: అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని బట్టపల్లిలో గ్రామస్తులు కరసేవకులను సన్మానించారు. 1992లో అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామానికి చెందిన రాచమల్ల రాజేందర్, కోల నరోత్తం, గుర్రం రవి, జంజీరపు సాయికుమార్, మాదాసు లక్ష్మీరాజంను గ్రామస్తులు స్థానిక అంజనేయస్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు.